క్లుప్తంగా

నెరవేరిన సొంతింటి కల



గృహ ప్రవేశంలో ఎమ్మెల్సీ దువ్వాడ, అధికారులు

టెక్కలి: టెక్కలి శ్యామసుందరాపురం సమీపంలోని వైఎస్సార్ జగనన్న కాలనీలో చౌదరి ధనలక్ష్మి, శ్రీనివాస్ దంపతులు ఆదివారం చేసిన గృహ ప్రవేశానికి ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్, తహసీల్దార్ ఆర్.బాలమురళీకృష్ణ, వీఆర్వో ఎ.మల్లేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు ధనలక్ష్మి మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దయతో సొంతింటి కల నెరవేరిందని ఎమ్మెల్సీ వద్ద ఆనందం వ్యక్తం చేశారు.

బోరు పనులు ప్రారంభం



బోరు పనులకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

కంచిలి: మండలంలోని కాకర్లపుట్టుగ గ్రామంలో మినీ మంచినీటి పథకం ఏర్పాటు కోసం బోరు తవ్వకం పనులు ఆదివారం ప్రారంభమయ్యాయి. తలతంపర పంచాయతీ సర్పంచ్ డాక్టర్ దొలాయి జగబంధు పనులకు శంకుస్థాపన చేశారు. వార్డుసభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

దివ్యాంగుల కేంద్ర భవనానికి ఆర్థిక సాయం



విరాళాన్ని అందజేస్తున్న దృశ్యం

కంచిలి: మండపల్లి గ్రామంలో సీతయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగుల చిన్నారుల సేవా కేంద్రం నిర్మాణానికి ఒడిశాకు చెందిన కార్మికుల ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ రూ. 13 వేలు ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. ఈ మొత్తాన్ని సీతయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గుళ్ల రమేష్‌కు ఆదివారం అందజేశారు.

జనరల్ సివిల్ సర్జన్‌గా లక్ష్మణరావు



టెక్కలి రూరల్: టెక్కలి జిల్లా ఆస్పత్రి జనరల్ సివిల్ సర్జన్‌గా నియమితులైన డాక్టర్ లక్ష్మణరావు ఆదివారం విధుల్లో చేరారు. గతంలో ఇదే ఆస్పత్రిలో జనరల్ ఎండీగా విధులు నిర్వహించి పాలకొండ జిల్లా ఆస్పత్రికి బదిలీపై వెళ్లారు. ఇప్పుడు జనరల్ సివిల్ సర్జన్‌గా పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు

విలేకరి మృతికి సంతాపం



రెడ్డి శశిభాస్కర్ (ఫైల్)

కంచిలి: బొగాబెణి పంచాయతీ పరిధి బొనమాళి గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు రెడ్డి శశిభాస్కర్ (63) అనారోగ్యంతో శనివారం రాత్రి విశాఖలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో మృతి చెందారు. ఈయన పలు దినపత్రికల్లో విలేకరిగా పనిచేశారు. ఇతనికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. శశిభాస్కర్ మృతిపై పలువురు జర్నలిస్టులు సంతాపం తెలియజేశారు.

చర్చిలో జెడ్పీ చైర్‌పర్సన్ ప్రత్యేక ప్రార్థనలు



చైర్‌పర్సన్ విజయను సన్మానిస్తున్న చర్చి కమిటీ సభ్యులు

సోంపేట: సోంపేట పట్టణంలోని ఆంధ్రా బాపిస్టు చర్చిలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ పాల్గొన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మరలా ఏర్పడాలని ఆకాంక్షిస్తూ ప్రార్థనలు చేశారు. పాస్టర్ జాన్ అబ్రహ్మం క్రీస్తు సందేశాన్ని వినిపించారు. ఈ సందర్భంగా చర్చి కమిటీ ఆధ్వర్యంలో చైర్‌పర్సన్ విజయను దుశ్శాలువతో సన్మానించారు. ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ ఉన్నారు.

అర్హులందరికీ ఇళ్ల పట్టాలు



పట్టాలు అందజేస్తున్న గురుమూర్తి

ఇచ్ఛాపురం రూరల్: అర్హులందరికీ ఇళ్ల పట్టాలు అందించిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి అన్నారు. బూర్జపాడు పంచాయతీ డొంకూరు గ్రామంలో 46 మందికి ఇంటి పట్టాలను ఆదివారం అందజేశారు. సర్పంచ్ బుద్ధ కళ్యాణ్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ సల్ల ప్రవీణ్ పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

పిల్లల నిండు జీవితానికి రెండు చుక్కలు చాలా అవసరమని అధికారులు, ప్రజాప్రతినిధులు అన్నారు. పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఆస్పత్రులు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, సచివాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రధాన కూడళ్లలో కేంద్రాలను ఏర్పాటు చేసి అప్పుడే పుట్టిన చిన్నారి నుంచి ఐదేళ్లలోపు పిల్లలకు వైద్యసిబ్బంది పోలియో చుక్కలు వేశారు. అందరి సహకారంతోనే పోలియో మహమ్మారిని సమూలంగా తరిమేయడం సాధ్యమని పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు పర్యవేక్షించారు.

–సాక్షి నెట్‌వర్క్



టెక్కలి: జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో చిన్నారులకు చుక్కలు మందు వేస్తున్న కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి



కంచిలి: మఠం కంచిలి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎంపిపి పైల దేవదాస్‌రెడ్డి



టెక్కలి: జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, మేజర్ పంచాయతీ సర్పంచ్ సుజాత



మందసలో పోలియో చుక్కలు వేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకుడు చెరుకుపల్లి లక్ష్మణమూర్తి



వజ్రపుకొత్తూరు రూరల్: చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న వైద్య సిబ్బంది



వజ్రపుకొత్తూరు రూరల్:నువ్వలరేవులో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న సర్పంచ్ యజ్ఞా



ఇచ్ఛాపురం: బెల్లుపడ మండపం వద్ద పోలియో కేంద్రంలో చిన్నారులకు చుక్కలమందు వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి



కోటబొమ్మాళి: కొత్తపల్లిలో పోలియోచుక్కలు వేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరమణారావు



కోటబొమ్మాళి: గంగరాంలో పోలియోచుక్కలు వేస్తున్న ఎంపీపీ రోణంకి ఉమ



సంతబొమ్మాళిలో చిన్నారులకు చుక్కలమందు వేస్తున్న ఎంపీడీవో ఉమాసుందరి



కాశీబుగ్గ: మొదుగులపుట్టిలో పోలియో చుక్కల కార్యక్రమం ప్రారంభిస్తున్న ఎంపీపీ ఉంగ ప్రవీణ



కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 12వ వార్డు సచివాలయం వద్ద చిన్నారికి పోలియోడ్రాప్స్ వేస్తున్న మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు



పలాస: బ్రాహ్మణతర్లాలో పిల్లలకు పోలియో చుక్కలను వేస్తున్న ఎంపీడీవో మెట్ట వైకుంఠరావు



సోంపేటలో పోలియోడ్రాప్స్ వేస్తున్న రోటరీ ప్రతినిధులు



సోంపేటలో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ నిమ్మన దాస్



ఇచ్ఛాపురం రూరల్: చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎంపిపి బోరు పుష్ప



ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురంలో పోలియో చుక్కలు వేస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ



కవిటి: కొత్తపుట్టుగలో బాలుడికి పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు



నందిగాం: పెద్దబాణాపురంలో పోలియో చుక్కలు వేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్



నందిగాం: నరేంద్రపురంలో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి



ఇచ్ఛాపురం: పంజావీధి సచివాలయం వద్ద చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న సిబ్బంది

అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు
- అమలకుడియా సచివాలయ భవనం ప్రారంభం



సచివాలయ భవనం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి అప్పలరాజు

పలాస: అభివృద్ధితో పాటు ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు చెప్పారు. అభివృద్ధి, సంక్షేమానికి సీఎం జగన్ సమాన ప్రాధాన్యం ఇచ్చారన్నారు. అమలకుడియా గ్రామ సచివాలయ భవనాన్ని ఆదివారం ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ కొర్ల శిరీష అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ.. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని జగనన్న ప్రభుత్వంతో సాకారమైందన్నారు. గత టీడీపీ ప్రభుత్వం హయాంలో పింఛను కావాలంటే జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి ఉందా అని ప్రశ్నించగా.. కరతాళ ధ్వనుల మధ్య లేదంటూ ప్రజలు బదులిచ్చారు. జన్మభూమి కమిటీలు కావాలా? గ్రామ వాలంటీర్లు కావాలాఅని మంత్రి అడగ్గా వలంటీర్లే కావాలి అంటూ సభకు హాజరైన జనం బదులిచ్చారు. అమలకుడియా పంచాయతీలో 60 ఏళ్ల గౌతు కుటుంబ పాలనలో ఒక భవనమైన నిర్మించలేదన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ఐదేళ్ల పాలనలో రూ.60 లక్షలతో సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రం, అమలకుడియాకు రోడ్డు, వెంకటాపురం–టెక్కలిపట్నం నాలుగులేన్ల రోడ్డు, మంచినీటి సదుపాయం, అంగన్‌వాడీ భవనం, నాడు–నేడు పథకం ద్వారా పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. అమలకుడియా కాలనీకి గత ప్రభుత్వం రోడ్డు వేయలేకపోయిందని, ఇప్పుడు మన ప్రభుత్వం వేస్తుందన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను చేరువ చేశామన్నారు. దీన్ని చూసి ఓర్వలేని చంద్రబాబు డబ్బులు ఇవ్వద్దని ప్రధానమంత్రికి లేఖ రాశారని, కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకోవాలని చూశారని మండిపడ్డారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉంగ ప్రవీణ, ఎంపీడీవో మెట్ట వైకుంఠరావు, పంచాయతీ కార్యదర్శి రాహుల్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి ఉంగ సాయికృష్ణ, కొర్ల మురళీకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు, దువ్వాడ రవి, అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధన పాల్గొన్నారు.

త్వరితగతిన బూత్ కమిటీల నియామకం

- మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్



కవిటి: మాట్లాడుతున్న సాయిరాజ్

కవిటి: రానున్న ఎన్నికల్లో పార్టీ శ్రేణుల్ని ఒకేతాటిపై నడిపేందుకు వీలుగా బూత్‌కమిటీల నియామక ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. బల్లిపుట్టుగలోని తన నివాసంలో కంచిలి మండల ముఖ్యనేతలతో ఆదివారం సమీక్షించారు. పార్టీ కేంద్రపాలక మండలి ఇచ్చిన మార్గదర్శకాల మేరకు అన్ని బూత్‌లకు కమిటీల నియాకం త్వరితగతిన పూర్తిచేయడంలో నేతలు లకపాత్ర పోషించాలన్నారు. రానున్న ఎన్నికల్లో విజయానికి నాయకులందరూ కృషి చేయాలన్నారు. కంచిలి ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల కన్వీనర్ వజ్జ మృత్యుంజయరావు, మండల వ్యవసాయ సలహా మండలి కన్వీనర్ లడ్డూ కేశవ్‌పాత్రో, దుర్గాశి ధర్మారావు, బల్లెడ సుమన్, తలగాన తిరుపతి పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

సోంపేట: అన్నివర్గాల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. సోంపేట మేజర్ పంచాయతీలో ఎస్సీ, సొండి కులాల సంఘ భవనాల నిర్మాణ పనులకు మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్‌తో కలిసి ఆదివారం భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ.. ఐదేళ్లలో సీఎం జగన్ సుపరిపాలన సాగించారన్నారు. అన్నివర్గాల ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందారని చెప్పారు. ఎస్సీ, సొండి కులాల సామాజిక భవనాలు పూర్తి చేయడానికి జెడ్పీ నుంచి ఒక్కో భవనానికి రూ. ఐదు లక్షల నిధులు మంజూరు చేసినట్టు వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మన దాస్, మండల పార్టీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, సర్పంచ్ నగిరి ప్రభావతి, వైస్ ఎంపీపీ రేగు ప్రేమ, నాయకులు మాఫ్టీల మంజు, పొడుత కామేష్, ప్రత్తి అన్వేష, బెనర్జీ , తోట ఢిల్లీ, సొండి, ఎస్సీ కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

టెక్కలి రూరల్: ప్రకృతి వ్యవసాయంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని ప్రకృతి వ్యవసాయ మోడల్ మేకర్స్ షణ్ముఖ అన్నారు. తెలినీలాపురం గ్రామంలో ఆదర్శ రైతు పోలాకి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ప్రతి రైతు సేంద్రియ ఎరువుల ద్వారా పంటలను సాగు చేయాలని సూచించారు. మోడల్ మేకర్స్ సభ్యులు సింహాచలం, అశోక్ కుమార్, ఐఆర్‌పీఎస్ గోవిందా, ఆదినారాయణ, చిన్నబాబు, యూనిట్ ఇన్‌చార్జి బాలకృష్ణ ఉన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమం



వృద్ధురాలికి లబ్ధిని వివరిస్తున్న నాయకులు

సంతబొమ్మాళి: రాజకీయాలకు అతీతంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌హన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యూత్ సెక్రటరీ కోత సతీష్ అన్నారు. కోటపాడు పంచాయతీలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం నుంచి ఎంత లబ్ధి చేకూరిందో వివరించారు. స్థానిక సర్పంచ్ కోత ఇందిర, ఎంపీటీసీ సభ్యురాలు కోత శ్రీకన్య, నాయకులు ఎం.అప్పారావు, పి.రామకృష్ణ, మార్పు నాగభూషణరావు ఉన్నారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పరిశీలన



స్థలపరిశీలలో ఎమ్మెల్సీ శ్రీనివాస్, అధికారులు

టెక్కలి: అక్రిడియేషన్ కలిగిన జర్నలిస్టులకు ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇళ్ల స్థలాల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్ అధికారులకు సూచించారు. టెక్కలి జగతిమెట్ట సమీపంలో కేటాయించిన స్థలాన్ని తహసీల్దారు ఆర్.బాలమురళికృష్ణతో కలిసి ఆదివారం పరిశీలించారు. ప్లాట్ల కేటాయింపు ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. వీఆర్వో మల్లేశ్వరరావు, పలువురు జర్నలిస్టులు ఉన్నారు.

బోరు ఏర్పాటుకు భూమి పూజ

టెక్కలి పట్టణంలో నిర్మిస్తున్న వైభవ వేంకటేశ్వర ఆలయం వద్ద మంచినీటి బోరు పనులకు ఎమ్మెల్సీ శ్రీనివాస్ భూమి పూజ చేశారు. సర్పంచ్ జి.సుజాత, నాయకులు పి.చంటి, కె.అజయ్, బి.ధనుంజయ్, బి.గురివినాయుడు, ఎస్.శంకర్, బి.రాజు, వర్తక సంఘం అధ్యక్షుడు వి.గోవిందరాజు ఉన్నారు.

అభివృద్ధి చేస్తున్నాం.. ఆదరించండి



మహిళలతో మాట్లాడుతున్న పిరియా విజయ

ఇచ్ఛాపురం రూరల్: గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గాన్ని ఎంతగానే అభివృద్ధి చేశామని, రాబోయే ఎన్నికల్లో తమను ఆదరించాలని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. లొద్దపుట్టిలో ఆమె ఆదివారం పర్యటించి మహిళా సంఘాలతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను మళ్లీ మనందరం పొందాలంటే వచ్చే ఎన్నికల్లో జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, ఎంపీటీసీ సభ్యులు పిట్ట హేమలత ఆనంద్, ఆశి మందాకిని, జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తం పాల్గొన్నారు.

జగనే మళ్లీ సీఎం



కల్వర్టు పనులకు శంకుస్థాపన చేస్తున్న తిలక్

నందిగాం: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే మరోమారు ముఖ్యమంత్రి అవుతారని వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ అన్నారు. పెద్దబాణాపురంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తితో కలిసి ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్సీ శ్మశానవాటిక వద్ద పైపు కల్వర్టు నిర్మాణం, అంగన్‌వాడీ కేంద్రం మరమ్మతులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ.. అన్నివర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం జగన్‌కు రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, జేసీఎస్ ఇన్‌చార్జి జడ్యాడ జయరాం, నాయకులు పూడి ఆశారాణి, కణితి నారాయణమూర్తి, బొమ్మాళి గున్నయ్య, పోలాకి మోహనరావు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆసరా పంపిణీ

ఇచ్ఛాపురం రూరల్: లొద్దపుట్టి గ్రామానికి చెందిన జానకీమాత స్వయంశక్తి సంఘానికి చెందిన పంది సీతమ్మ, అంబటి బుడ్డమ్మలు ఇటీవలే మృతిచెందారు. నాలుగో విడత ఆసరరా రుణమాఫీ అర్హులు కావడంతో నామినీగా ఉన్న వారి కుటుంబసభ్యులకు రూ. 11,500 లు చొప్పున జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ ఆదివారం అందజేశారు. ఎంపీపీ బోరపుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ ఉన్నారు.

నేడు సంక్షేమంపై దువ్వాడ సమీక్ష

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి 1, 2 సచివాలయాల పరిధిలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై సోమవారం ఉదయం పది గంటలకు పంచాయతీ కార్యాలయంలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షించనున్నారు. ఈ విషయాన్ని స్థానిక సర్పంచ్ కాళ్ల సంజీవరావు, వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.